# కొందరికే నాయకుడు

వసుంధర



ఇవి స్పెషలైజేషను రోజులు. వైద్యులలో కంటి డాక్టరు వేరు, పంటి డాక్టరు వేరు. ఇంజనీర్లలో మెకానికల్ ఇంజనీర్ వేరు. ఎలక్ట్రికల్ ఇంజనీర్ వేరు. కెమిస్ట్రీలో ఆర్గానిక్ కెమిస్ట్రీ వేరు. ఇనార్గానిక్ కెమిస్ట్రీ వేరు....ఇలా చెప్పుకుపోవాలంటే చాలా ఉదాహరణలున్నాయి.

రాఘవరావు ఒక సామాన్య ఉద్యోగి అని చెప్పి ఊరుకుంటే ఎవ్వరూ అంగీకరించరు. అతను అందరు ఉద్యోగస్తుల్లా తన కార్యకలాపాలను ఉద్యోగపు పనులకే పరిమితం చేసుకోలేదు. అతను రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల నాయకుడు. అనగా అతనికి రాజకీయాలలో ప్రమేయముందని చెప్పుకోవాలి.

రాఘవరావుకి వచ్చే జీతం మూడువందలపైచిలుకుమాత్రమే. అయినా ఫరవాలేదు. అతనికింకా పిల్లలు లేరు. పెళ్ళై సంవత్సరం మాత్రమే గడిచింది. అతని జీతం మీద ఆధారపడ్డ ఇతర వ్యక్తులు లేరు. ఈ కారణాలవల్ల అతను అదే జీతం తెచ్చుకుంటున్న తోటి ఉద్యోగస్తులకంటె [illegible]కిగా ఉంటాడు.

ఆ విషయమలా ఉంచితే-చిన్న నాట్నించీ ఉపన్యాసాలివ్వడమూ, నాయకత్వం వహించడమూ రాఘవ రావుకు బాగా అలవాటు. హైస్కూల్లోనూ, కాలేజీలోనూకూడా అతను విద్యార్థి నాయకుడుగా వెలిసిల్లాడు. ఆ అర్హతలతోనే అతను ప్రభుత్వోద్యోగుల నాయకుడయ్యాడు.

ఏ నాయకుడి ఉనికికైనా గుర్తింపు లభించాలంటే ఒకే ఒక్క మార్గముంది. అదే సమ్మెలు చేయించడం.

ఈ ప్రయత్నాన్ని ప్రభుత్వం తీవ్రంగా విరసించింది. ఫలితాలు దారుణంగా ఉండగలవని హెచ్చరించింది. అయినా నాయకులు తమ వాగ్ధాటిలో ఉద్యోగస్తులకు నచ్చచెప్పగలిగారు. ఫలితంగా రెండు నెలల పాటు ఏకధాటిగా సమ్మె జరిగింది.

అయితే ప్రభుత్వం ఈ సమ్మె విషయంలో చాలా మొండిగా వ్యవహరించింది. సమ్మె చేయడం మానితేగానీ-ఉద్యోగస్తుల ఇబ్బంది

---

ఆఫీసుకు బయల్దేరేముందు భార్యమీద విసుక్కున్నాడు. అతని విసుగుకు బదులుగా తపతి విరుచుకుపడింది. నేను కాబట్టి పనిమనిషి రాకపోయినా ఈ పాటికి అన్నం పెట్ట గలిగానంది. రాఘవరావు నోరుమూసుకుని ఆఫీసుకు వెళ్ళి-అక్కడ నోరుతెరిచి తను సాధించిన దాని గురించి అందరికీ వివరించి చెప్పాడు.

---

విషయంలో చర్చలకు దిగమని నిష్కర్షగా చెప్పింది. ఇరు వర్గాల వారూ పట్టుదలగా వ్యవహరించారు. అలా రెండు నెలలు గడిచే సరికి ఉద్యోగస్తుల పట్టుదల సడల సాగింది. ఆర్థిక ఇబ్బందులు వారి విశ్వాసాన్ని పరీక్షించ నారంభించగా-నాయకులమీద వారు విసుక్కోవడం కూడా ప్రారంభించారు.

తనకు గుర్తింపు లభించడం కోసం రాఘవరావు చాలాసార్లు ప్రయత్నించి సఫలుడయ్యాడు. కానీ, ఇటీవలే అతనికి గడ్డు సమస్య వచ్చింది. ఒక్క రాఘవరావు మాత్రమే కాక రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నాయకులంతా కలిసి పెద్ద ఎత్తున రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె జరిపించారు.

ఇంతకాలం ఉద్యోగులు తమ సమ్మెను కొనసాగిస్తారని ఊహించని ప్రభుత్వంకూడాతన మొండితనాన్ని కొంతవరకూ తగ్గించి-ఉద్యోగస్థుల నాయకులతో చర్చలు ప్రారంభించింది. కానీ, ఇరుపక్షాల వారికీ సామరస్యం కుదిరే లక్షణాలు కనబడలేదు. అలా పక్షం రోజులపాటు సంభాషణలు కొనసాగేక-మరి సమ్మె కొనసాగించడం సాధ్యపడదని ఉద్యోగుల నాయకులు గుర్తించారు. ప్రభుత్వం అంగీకరించిన కొలది వేతనపు హెచ్చింపుకు అంగీకార సూచనగా వారు తాత్కాలికంగా సమ్మెను విరమించారు. ఇది నిస్సహాయ స్థితిలో తీసుకోబడిన నిర్ణయం.

అయితే ప్రభుత్వంపెట్టిన ఇతర అంశలు ఉద్యోగస్థులనందరినీ కలవర పరిచాయి. సమ్మెకాలంలో ఉద్యోగంనుంచి తొలగించబడిన తాత్కాలికోద్యోగులకు మళ్ళీ ఆయా ఉద్యోగాలివ్వడం జరగదంది ప్రభుత్వం. అంతే కాదు-సమ్మె సందర్భంగా అరెస్టయిన వారిమీద ఉన్న కేసులు ఉపసంహరించుకోవడం జరిగదంది. అన్నిటికీ మించి-సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులకు సమ్మె జరిగిన కాలానికి జీతమివ్వబడదన్న విషయం వారికి ఆశనిపాతమే అయింది.

కానీ రాఘవరావులాంటి నాయకులూరుకోలేదు. వారు తరచుగా ప్రభుత్వంతో ఈ విషయాలన్నీ చర్చిస్తూనే ఉన్నారు. అప్పుడప్పుడు రాజధానికి వెళ్ళి విషయాలు మాట్లాడి వస్తున్నారు. వాళ్ళ కృషి ఫలితంగా-ఉద్యోగంలోంచి తొలగించబడ్డ వారందరికీ తిరిగి ఉద్యోగాలు లభించాయి. అరెస్టయిన ఉద్యోగులందరి మీదా కేసులుపసంహరించుకోబడ్డాయి. కానీ సమ్మెకాలానికి జీతాలివ్వడానికి ప్రభుత్వం అంగీకరించలేదు. "ఆ కాలంలో మీరు పని చేయలేదు. చేయని కాలానికి జీతమెలా ఇచ్చేది?" అంది ప్రభుత్వం. "తమ హక్కుల కోసం సమ్మె చేయడం - ఉద్యోగుల ధర్మం. ప్రభుత్వం జాప్యం వల్లనే సమ్మె అంతకాలం కొనసాగింది. అందువల్ల మేము పని చేయలేదంటే ఆ బాధ్యత ప్రభుత్వానిదే-" అంటారు రాఘవరావు వగైరాలు.

మాటలు జరుగుతూనే ఉన్నాయి. సమ్మెకాలపు జీతానికి సరిపడ్డ మొత్తాన్ని ముందు అప్పుగా ఇచ్చి తర్వాత ఉద్యోగుల జీతాల్లోంచి

స్వల్ప మొత్తాల వాయిదాలతో ఆ అప్పును చెల్లు చేసుకుంటామని ప్రభుత్వం ప్రకటించింది. కానీ రాఘవరావులాంటి వారు దీనికి సమ్మతించ లేదు. తమ ప్రయత్నాలు మానలేదు. తమ నాయకత్వానికే ఇది ఒక సవాలుగా భావించి వారు కార్యదీక్షతో పనిచేశారు.

ఎలాగైతేనేం - వీరికృషి ఫలితంగా ప్రభుత్వం తన వైఖరి మార్చుకుంది. ఏవో కొన్ని సాధారణ నిబంధనలు పెట్టి - సమ్మె కాలానికి జీతమివ్వడానికి ప్రభుత్వం అంగీకరించింది. ప్రభుత్వాన్నందుకు ఒప్పించ గలిగిన నాయకులలో రాఘవరావు ఉన్నాడు. అతను నిన్ననే రాజధాని నుంచి తిరిగి వచ్చాడు. అన్ని ఆఫీసులకూ ఈ విషయంలో పంపబడుతున్న ఆర్డరు కాగితం తాలుకు కాపీ ఒకటి అతను కూడా తీసుకు వచ్చాడు. దాన్నీరోజున ఆఫీసులో ప్రదర్శించి తన నాయకత్వపు విలువ ఎటువంటిదో అందరికీ అర్థమయ్యేలా చేయాలని అతను ఆతృత పడుతున్నాడు.

అందుకే అతను చాలా హుషారుగా ఉన్నాడు. వీలైనంత త్వరగా ఆఫీసుకు వెళ్ళాలని తొందర పడుతున్నాడు. తనకు లభించ బోయే అభినందన పరంపరలను తల్చుకుంటూ మురిసి పోతున్నాడు.

రాఘవరావు భార్య తపతి - అతను పడే తొందరకు చలించ లేదు. ఆ రోజు అన్నీ ఆలస్యమే అవుతున్నాయి. కారణం - పని మనిషి రాలేదు. అన్ని పనులూ తనే చేసుకోవాలి. అందువల్ల ఆరింటికి రావల్సిన కాఫీ ఏడింటికి అందింది. తొమ్మిదింటికి తయారు కావాల్సిన భోజనం పావు తక్కువ పదివరకూ సిద్ధంకాలేదు. పెందరాళే వెళ్ళాలనుకున్న రాఘవరావారోజు ఆఫీసుకు అరగంట లేటయ్యాడు.

ఆఫీసుకు బయల్దేరే ముందు తను భార్య మీద విసుక్కున్నాడు. అతని విసుగుకు బదులుగా తపతి విరుచుకు పడింది. నేను కాలుట్టి పనిమనిషి రాకపోయినా ఈ పాటికి అన్నం పెట్టగలిగానంది. రాఘవరావు నోరు మూసుకుని ఆఫీసుకు వెళ్ళి - అక్కడ నోరు తెరిచి తను సాధించిన దాని గురించి అందరికీ వివరించి చెప్పాడు.

రాఘవరావు విజయోత్సాహం ఆ రోజుతో ఆగలేదు. అలా వారం రోజుల పాటు (అనగా ఒకటవ తారీఖు వచ్చే వరకూ) కొనసాగింది. ఈ వారం రోజులూ అతను న్యాయానికీ, ధర్మానికీ

అంతిమ విజయం ఏ విధంగా లభించేదీ - తనతోటి ఉద్యోగులతో వివరిస్తూండగా – వారతన్ని ఆరాధనా భావంతో తిలకిస్తూండే వారు. ప్రతిరోజు సాయంత్రం అతన్ని ఎవరో ఒకరు 'టీ'కి పిలిచి సన్మానం కూడా చేస్తూండే వారు.

అయితే ఈ వారం రోజులు కూడా రాఘవరావు ఆఫీసుకి లేటు కావడం తప్పలేదు. కారణం తెలుసును కాబట్టి, విసుక్కుంటే తపతి మాట్లాడే తీరు తెలుసును కాబట్టి— అతను మారు మాట్లాడకుండా గడుపుకు పోయాడు.

జీతాల రోజు వచ్చింది. ఉద్యోగస్తులందరూ ఎంతో సంతోషంతో తమ జీతాలనందుకున్నారు. రాఘవరావు కూడా రెట్టింపు సంతోషంతో ఇంటికి వచ్చారు. ఆ రోజు ఒక పండుగలా గడిచి పోయింది వారికి. హాయిగా నిద్రపోయాడు రాఘవరావు.

మర్నాడుదయం ఇంట్లో ఏదో ఘర్షణ జరుగుతున్నట్లనిపించి రాఘవరావుకు మెలకువ వచ్చింది. లేచి చూస్తే ఏమీలేదు మామూలే.. తపతి పని మనిషితో ఘర్షణ పడుతుంది.

"మనిషన్నాక రోగం రాకుండా ఉంటుందామ్మా - ఒంట్లో బాగుంటే ఒళ్ళు దాచుకోకుండా పని చేస్తున్నాగదా - వారం రోజులు రాలేదని డబ్బులు విరగ్గోస్తారా? ఇది న్యాయం కాదు...." అంటోంది పనిమనిషి.

"నువ్వు పని చేయని రోజులకు నేను డబ్బెందుకివ్వాలి?" అంటోంది తపతి. చివరకు తపతికే విజయం లభించింది. గొణుక్కుంటూ తన పని చేసుకో సాగింది పనిమనిషి.

ఈ సంభాషణ వింటూన్న రాఘవరావు చలించలేదు. ఏదో ఆడవాళ్ళ గొడవలే అనుకుంటూ. అతను తనకార్యక్రమంలోపడ్డాడు

కావడానికి వైద్యమే తన వృత్తి అయినా-కడుపు నొప్పితో మెలికలు తిరిగి పోతున్న రోగిని చూసి చలించడు కంటిస్పెషలిస్టు. అది తనపని కాదను కుంటాడు. ఎందుకంటే ఇవి స్పెషలైజేషన్ రోజులు.

రాఘవరావు పనివారల హక్కులగురించి, ఎన్నో పర్యాయాలు ఉపన్యాసాలిచ్చి ఉండవచ్చు. కానీ, అతనికి అందరి పనివారలహక్కులతోనూ సంబంధం లేదు. వారిలో అతను కొందరికే (రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు) నాయకుడు.

ఆమె సమస్య నర్థం చేసుకునేందుకు ఆ పని మనిషి రాష్ట్ర ప్రభుత్వోద్యోగి కాదు మరి! •